
తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

మంగళవారం । జూన్ । 11 । 2024

జనరల్ న్యూస్

03

# మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవికి షేక్ రాహత్ జబ్బర్ రాజీనామా..






**నందికొట్కూరు, జూన్ 10 (పీపుల్స్ మోటివేషన్):-**

నందికొట్కూరు పట్టణంలోని మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవికి షేక్ రాహత్ జబ్బర్ సోమవారం రాజీనామా చేశారు. తన రాజీనామా పత్రాన్ని మార్కెట్ యార్డ్ ఇన్చార్జ్ సెక్రటరీ ఎన్. రామచంద్రయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి నా వంతు కృషి చేశాను అని... రైతులకు అన్ని విధాలుగా అందుబాటులో ఉండి సేవలు అందించానని నా వ్యక్తిగత కారణాలవల్లే మార్కెట్ యార్డ్ పదవికి రాజీనామా చేశానని ఆయన అన్నారు. తనపై నమ్మకం ఉంచి ఈ పదవి తనకు అప్పగించిన రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డికి ఎప్పటికి రుణపడి ఉంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువ నాయకుడు షంషీర్ తదితరులు పాల్గొన్నారు.

# 2018 సంవత్సరం పంట నష్టపరిహారం నిధులు తక్షణం విడుదల చేయాలి

**దేవనకొండ, జూన్ 10 (పీపుల్స్ మోటివేషన్):-**

దేవనకొండ తహసీల్దార్ కార్యాలయం ముందు సిపిఐ యం.య ల్ లిభరేషన్ పార్టీ అఖిలభారత రైతు మహాసభ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన 2018 సంవత్సరంలో ఆంధ్ర రాష్ట్రం కర్నూలు జిల్లా లోని 42 మండలాల్లో విపరీతమైనటువంటి కరువు వచ్చిందని కేంద్ర కరువు పరిశీలన బృందం కరువు మండలాలుగా ప్రకటించి పంట నష్టపరిహారం రైతు అకౌంట్లో జమ చేయు సందర్భంలో 2019 సంవత్సరములో రాష్ట్రవ్యాప్తంగా అసెంబ్లీ ఎన్నికలు రావడం వలన 2019 ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం రావడం వలన వైసీపీ జగన్మోహన్ రెడ్డి ఇది 2018 తెలుగుదేశం ప్రభుత్వం కరువు అని నాకు సంబంధం లేదని నేను వేయను అని రైతుల్ని దగా చేయడం మోసం చేయడం అన్యాయం చేయడం జరిగిందని అందువల్ల 2018లో పంట నష్టపరిహారం విషయంలో ఆంధ్ర రాష్ట్ర కర్నూలు జిల్లా రైతులు నష్టపోవడం జరిగిందని ఇప్పుడు 2024 సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం రావడం జరిగి%శీ%దని అందువల్ల నారా చంద్రబాబు నాయుడు స్పందించి తక్షణమే 2018 సంవత్సరము పెండింగ్లో ఉన్నటువంటి రైతుల పంట నష్టపరిహారం నిధులను విడుదల చేసి రైతులను ఆదుకోవాలని 2023 సంవత్సరానికి సంబంధించిన పంటల బీమా పథకం నిధులను విడుదల చేసి రైత అకౌంట్లో జమ చేసి రైతులను ఆదుకోవాలని ఈ సంవత్సరం ఖరీఫ్ ప్రారంభమైనందువలన రైతులు విత్తనాల కొరకు ఎరువుల కొరకు మందుల కొరకు పెట్టుబడుల డబ్బులు లేక అనేక ఇబ్బందులు కష్టాలు పడుతున్నారని మరి చంద్రబాబు నాయుడు తక్షణమే స్పందించి రైతులను ఆదుకునే దాని కొరకు 2018 పంట నష్టపరిహారం నిధులను విడుదల చేసి రైతులను ఆదుకోవాలని సిపిఐ యం. య ల్ లిబరేషన్ పార్టీగా అఖిల భారత రైతు మహాసభ సంఘం తరపున రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాం ఈ ఆందోళన కార్యక్రమంలో రైతులు రైతు సంఘం నాయకులు భూసల నాగరాజు ఉప్పరి వీరన్న రమేష్ వెంకటాపురం సంపత్ ఈదుల దేవర బండ రాముడు నల్లారెడ్డి దస్తగిరి నరసింహులు నేలతలమరి చంద్రన్న గుడిమిరాళ్ల కౌలుట్ల తువ్వదొడ్డి గిరి ఇబ్రహీం శంకర్ తదితరులు రైతులు పాల్గొనడం జరిగింది అనంతరం తాసిల్దార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.



# వైసీపీ కార్యకర్తలపై బెదిరింపులకు గురి చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు





**ఎమ్మెల్యే వీరుపాక్షి**

**దేవనకొండ, జూన్ 10(పీపుల్ మోటివేషన్):-**

దేవనకొండ మండలం కేంద్రంలో ఆదివారం శ్రీ లక్ష్మీ రంగా కళ్యాణ మండపంలో రసూల్ కుమారుడు వివాహానికి ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మండల కేంద్రంలో ఉన్న దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి, మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. తదనంతరం ఎమ్మెల్యే వీరుపాక్షి వైసీపీ మండల నాయకులతో కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నివాసానికి వెళ్లడం జరిగిందన్నారు జగన్మోహన్ రెడ్డి నాతో మాట్లాడుతూ ఈవీఎంలు ట్యాంపరింగ్ జరగడంతో మహా మేధావులు ఓడిపోయిన ఇలాంటి సందర్భంలో కూడా ఆలూరు నియోజకవర్గం ప్రజలు నిన్ను గెలిపించారంటే చాలా సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా ప్రతి వైసిపి నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. మీ నియోజకవర్గంలో వైసిపి నాయకులు పైన కార్యకర్తల పైన ఎలాంటి బెదిరింపులు, దాడులు జరిగితే వారి పక్షాన పోరాడడానికి వైసిపి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చాడన్నాడు అదేవిధంగా మన నియోజకవర్గంలో ఏ కార్యకర్తపై దాడులు జరిగిన బెదిరింపులుకు గురిచేసిన వారి పక్షాన నేను ఉంటానని అలాగే ప్రతి వైసీపీ నాయకుడు కూడా అండగా నిలబడాలని కోరారు. ఆలూరు నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి చేయాలని ఆశ కలిగి ఉండేదని దురదృష్ట శాతం మన ప్రభుత్వం అధికారంలోకి రాలేదని వచ్చే 2029 ఎన్నికల్లో కచ్చితంగా మన ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఎవరు కూడా తొందరపాటు పడకుండా సహనం కలిగి ఉండాలని కోరారు. అలాగే అసెంబ్లీలో కూడా నియోజకవర్గ అభివృద్ధి కొరకు పోరాడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు బూసినె వెంకటేష్, పాలకుర్తి హర్షవర్ధన్ రెడ్డి, తలమర్రి రాజారెడ్డి, హంపి రెడ్డి, జయరాముడు, పల్లె దొడ్డి చంద్రన్న, మండల కన్వీనర్ తపాల శ్రీనివాసులు,పొట్లపాడు కేసన్న, బంగి నాగరాజు, తువ్వదొడ్డి మోహన్ రెడ్డి, తెర్నేకల్ సర్పంచ్ అరుణ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఈనెల 12వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం

- **ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వెళ్ళదలచిన ప్రజలకు నియోజకవర్గానికి 4 బస్సుల చొప్పున ఏర్పాటు చేయాలి**
- **జిల్లా కలెక్టర్ డా జి.సృజన**



**కర్నూలు, జూన్ 10 (పీపుల్స్ మోటివేషన్):-**

ఈనెల 12వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వెళ్ళదలచిన ప్రజలకు నియోజకవర్గానికి 4 బస్సులను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డా జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఈ అంశంపై జిల్లా కలెక్టర్ డా జి.సృజన సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గానికి 4 బస్సులు 11 వ తేదీ సాయంత్రం 6:30 గంటలకు బయలుదేరి, 12 వ తేదీ ఉదయం ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార స్థలికి చేరే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బస్సు కి 50 మంది చొప్పున నియోజకవర్గానికి 200 మంది ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వెళ్ళదలచిన ప్రజల వివరాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో కోఆర్డినేట్ చేసుకొని తీసుకోవాలన్నారు. నియోజకవర్గంలో ఏ పాయింట్ వద్ద బస్సును ఏర్పాటు చేస్తారనే విషయాన్ని ప్రజలకు తెలియచేయాలని కలెక్టర్ సూచించారు..అదే విధంగా బస్సుల్లో వెళ్ళే ప్రజలకు పాసులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ ను కలెక్టర్ ఆదేశించారు.. నియోజకవర్గంలో బస్సులు ఏ పాయింట్ వద్ద పెడుతున్నారనే వివరాలను సోమవారం సాయంత్రం లోపు ఇవ్వాలని జిల్లా పరిషత్ సీఈఓ ను కలెక్టర్ ఆదేశించారు. టెలీ కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ మధుసూదన్ రావు, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మనసున్న గొప్పవ్యక్తి బాలకృష్ణ

- **ఘనంగా సినీ నటుడు, ఎమ్మెల్యే బాలకృష్ణ జన్మదిన వేడుకలు**
- **కేన్సర్ రోగులకు ఉచితంగా చికిత్స అందించిన బాలకృష్ణ**
- **దేశవ్యాప్తంగా బాలకృష్ణకు అభిమానులు**



**శిరివెళ్ల, జూన్ 10 (పీపుల్స్ మోటివేషన్):**

సినీ నటుడు, హ్యాట్రిక్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ 64వ జన్మదిన వేడుకలను సోమవారం ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. అలాగే నేడు శిరివెళ్ల మండల కేంద్రంలోని రాయల్ కాప్స్ మండల అధ్యక్షుడు బండి రామచంద్రుడు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో రాయల్ కాప్స్ ఏపీ తెలంగాణ యువ పొలిటికల్ ప్రెసిడెంట్ అంగం శివరాయల్ (జర్నలిస్ట్), మాజీ ఎంపిటిసి గంతి తానేష, వెలుగుటూరి వెంకటరమణ, రామచంద్ర రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచి మనసున్న గొప్ప వ్యక్తి సినీ నందమూరి బాలకృష్ణ అని చెప్పారు. తను స్థాపించిన బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ లో కేన్సర్ రోగులకు ఉచితంగా బాలకృష్ణ చికిత్స అందిస్తున్నాడన్నారు. దేశవ్యాప్తంగా బాలకృష్ణకు అభిమానులు ఉన్నారన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.

# సిద్దేశ్వర అలుగును నిర్మించాలి

**ఏపీ రైతు సంఘం నాయకుడు పిక్కిలి వెంకటేశ్వర్లు**



**కొత్తపల్లె, జూన్ 10 (పీపుల్స్ మోటివేషన్):-**

కొత్తపల్లె మండలంలోని సిద్దేశ్వర అలుగును నిర్మించాలని రాయలసీమ తాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జ దశరథ రామిరెడ్డి నందికొట్కూరు ఏపీ రైతు సంఘం నాయకుడు పిక్కిలి వెంకటేశ్వర్లు సోమవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాయలసీమ జిల్లాలలో కరువు నివారించాలంటే శ్రీశైలం బ్యాక్ వాటర్ లో 854 అడుగుల నీరు ఉండాలని ఈ నీరు నిల్వ ఉండాలంటే సిద్దేశ్వర అలుగును నిర్మించాలని వీటి ద్వారా స్వాధ్యమని గత ఎనిమిది సంవత్సరాలలో అనేక పోరాటాలు చేసిన పాలకులకు చీమకుట్టినట్లయినా లేదని గత ప్రభుత్వం నిర్లక్ష్యం నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నారని రాయలసీమ వాసిగా ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి అని వారన్నారు. నూతనంగా ఏర్పడిన తెలుగుదేశం ప్రభుత్వానికి ఆరు మాసాల గడువు ఇస్తున్నాము అని ఈలోపు ప్రభుత్వం కార్యచరణ చేపట్టకపోతే ప్రజా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

